శ్రీ జనార్ధనశతకము

SL No. 666

13627

SREE

JANARDANA SATAKAM.

BY

Pamarty Butchiraju.

Author of Sri Sangeeta Jaganmohini, Balapalakudu,
Sri Krishna Niryanam &c. &c.

PUBLISHED BY

VONTEDDU NAGAYYA & SONS

RAJAHMUNDRY.

శ్రీ

శ్రీకృష్ణార్పణమస్తు.

శ్రీ జనార్దనశతకము

ఇది

పామర్తి బుచ్చిరాజు

చే రచియింపఁబడి

వంటెద్దు నాగయ్య అండ్ సన్సు

చే బ్రకటింపఁబడియె.

మొదటికూర్పు 1000 ప్రతులు.

రాజమహేంద్రవరము

శ్రీవిద్యానిలయ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

1913.

కాపీరైట్ రిజిస్టర్డు]

[వెల రు 0—2—0

విజ్ఞప్తి.

ఉదారస్త్రీ హృదయుల నామొహరును సంతకమును లేనిపుస్తకములు సమ్ముద్రాంకితనామములను పై విలాసములను నెఱుఁగ బఱుప వేఁడుచున్నాఁడ.

ఇట్లు,

విధేయుఁడు,

పామర్తి బుచ్చిరాజు

రాజమండ్రి.

పీఠిక.

కరుణాకరులారా!

నే నీ శతకమును రచించుటకుఁ గారణము నేను రాజమహేంద్రివరపురసమీపమున నున్న ధవళేశ్వరరథోత్సవమునకుఁ బోవుటయే.

మరి యొకటి. లోకానుభవ మంతగా లేకయున్నను నిప్పటివారి దుష్ఠగానస్థల వెలువరించుటయే నాకలఁ పగుటం జేసి యిందలిగ్రామ్యపదప్రయోగముల నే నొక్కింతయు లెక్కింప నయితిని. దినమున కొకటి రెండు గంటలచొప్పున నయిదుదినముల దీనిని ముగించితిని. సింహావలోకన మొనరింప నైతి. మన్ననస్వభావమును గలవిద్వన్మతపాత్రుల నే మన్నింప వేఁడుట సరియే కదా మత్సరగ్రస్తులం గూడ మన్నింపుఁ డని విన్నవించువాఁడ.

ఇట్లు,
విధేయుఁడు
గ్రంథకర్త.

Pamarty

ఉ. శ్రీధరు మేరుధీరు సురశేఖరు సన్మునిసేవితున్ హరిన్
భూధవు విష్ణు జిష్ణువును బూరుషశ్రేష్ఠు మురారి లీలమై
సీధర నందునింట వసియించుచు రాజిలి సర్వకాల మా
రాధపయోధరాధరికరంబుల రంజిలుకృష్ణుఁ గొల్చెదన్

ఉ. ఇమ్మహి నాదినుండియును నెన్నిక కెక్కినగంగ వెల్లనం
తమ్మున జన్మ మొందినయశస్కుని దాతను బ్రహ్మయాఖ్య నే
నెమ్మది నెల్లవేళల గణించి భజించుచు వాని సీదుపా
దమ్ములచెంత నుంచ సతతమ్ము నినున్ దలపోయుదున్ హరీ!

తే. గీ. పరగ దీనిని గోపాలబాల! నీవు
సంకిత మొనర్తు నే బ్రహ్మయాఖ్యుని దివి
సౌఖ్యముల నుంచుచును బునర్జన్మరహితుఁ
గా నొనర్ప వేఁడు కొనుచుఁ గరము మదిని.

శ్రీ

శ్రీకృష్ణార్పణమస్తు.

శ్రీ జ నా ర్ద న శ త క ము.

ఉ. శ్రీసతి బిగ్గకౌఁగిలి వశీకరణం బొనరించి బల్మిమై
భాసురభర్మచేలమును బట్టి యొకించుక లాగి క్రీడలం
భాసిలఁ జేయుప్రేమను గృపాపరిపూర్ణకటాక్ష! కొంత యీ
దాసునిపైనఁ జూపుము సదా నిను గొల్చెద శ్రీజనార్దనా! 1

ఉ. అంచితభక్తివశ్యతను నల్పపుజ్ఞానుఁడ నంచు నాత్మలో
నెంచక నీపదంబులపయిన్ వశియింప మదీయకాంక్ష లే
నుంచి కరంబులన్ మొగిచి యుత్పలచంపకమాలలన్ సమ
ర్పించెదఁ బేర్మిఁ గైకొని ధరించుము కాంచుము శ్రీజనార్దనా! 2

ఉ. ప్రామినకుల్ విరించికనుబ్రామి హరించి గభీరసింధువన్
భీమపరాక్రమం బణఁచి భీరువు వోలెను డాగి యున్న యా
సోమకుఁ జంపి వేదములు సూనున కిచ్చినమత్స్యరూపమున్
నీమముతోడ నేమరక నే మది నెంతును శ్రీజనార్దనా! 3

ఉ. ప్రేమ దలిర్ప మందరగిరిన్ జలరాశి మునుంగ కుండఁగా
స్వామి! భరింపవే యని సభక్తిమెయిన్ సుర లెల్ల వేఁడఁగా
నే మును కొండక్రింద ధరియించిననీ పెనుకచ్ఛపాకృతిన్
నీమముతోడ నేమరక నే మది నెంతును శ్రీజనార్దనా! 4

ఉ. భూమిని వార్ధి డాచి గదఁ బూని చరించుహిరణ్యనేత్రుఁ బ్రో
రాముని రూపుమాపి జలరాశి మునింగినభూమి నార్తర
క్షామణి! యుద్ధరించి నుతి గాంచినయజ్ఞవరాహరూపమున్
నీమముతోడ నేమరక నే మది నెంతును శ్రీజనార్దనా! 5

ఉ. తామస మెచ్చఁగాఁ దనయు దండన సేయుహిరణ్యకశ్యపుం
భూమిని బ్రీమఁ గంబమున ముజ్జగముల్ చలియింపఁ బ్రస్ఫుటత్
భీమనినాదముల్ సెలఁగ వెల్వడిచట్టినృసింహరూపముం
నీమముతోడ నేమరక నే మది నెంతును శ్రీజనార్దనా! 6

ఉ. బాములు పెట్టునట్టి సురవైరి బలిన్ గడతేర్పుమంచు సు
త్రాముఁడునాదిగాఁ గలసురల్ ప్రార్థింపఁగ మూఁడుపాదముల్
భూమిని దాని వేఁడుటకుఁ బోవఁగఁ దాల్చినవామనాకృతిం
నీమముతోడ నేమరక నే మది నెంతును శ్రీజనార్దనా! 7

ఉ. భీమపరాక్రమవిక్రమము వే మెఱయన్ జమదగ్నియాజ్ఞచే
వేమఱు భూమిపాలురను బీరము మాపుచు ఘోరభీకరసం
గ్రామమునందుఁ జంపి నుతి గాంచినభార్గవరామరూపమున్
నీమముతోడ నేమరక నే మది నెంతును శ్రీజనార్దనా! 8

ఉ. తామరసోద్భవాదులును దాపసవర్యులు నర్థి వేఁడఁగాఁ
గామమదాంధుఁడైన దశకంఠుశిరంబులు డొల్ల నేయను
ద్దామశరంబులం బఱపు తావకభీకరరామరూపమున్
నీమముతోడ నేమరక నే మది నెంతును శ్రీజనార్దనా! 9

ఉ. మోమున శేఁత్రన వ్రాలయు ముంగురు లల్లలనాడ నల్లఁవీ
స్తోమము ప్రీమఁ జెంపఁగ యశోదగృహంబునఁ జిన్నిబిడ్డవై
మామను నీలిబాహ్యఁ బరిమార్పఁగఁ దాల్చినకృష్ణరూపమున్
నీమముతోడ నేమరక నే మది నెంతును శ్రీజనార్దనా! 10

ఉ. కోమలదేహమున్ గుసుమకోమలి భార్యను లెక్క సేయకే
కామము మున్నుగాఁ గలవికారపుదుర్గుణముల్ విదల్చి యీ
భూమిజనాళి కెంతయు సుబుద్ధులు నేర్పు బుద్ధరూపమున్
నీమముతోడ నేమరక నే మది నెంతును శ్రీజనార్దనా! 11

ఉ. నీమము వీడి న్యాయము గణింపక దుష్కరదుష్టకార్యముల్
బూమె లొనర్చుదుర్జనుల ముష్కరులన్ మొదలంటఁ జంపి యీ
భూమిభరంబుఁ బాపు పనిఁ బూనెడుకల్కికావతారమున్
నీమముతోడ నేమరక నే మది నెంతును శ్రీజనార్దనా! 12

ఉ. ఓ కమలామనోరమణ! యో గజరక్షణ! యో మురాంతకా!
యో కనకాంగ! యో వరద! యో మధుసూదన! యో యశోనిధీ!
యో కరుణాలవాల! పురుషోత్తమ! యో యహితల్ప! శ్రీద! య
స్తోకముదంబునం గొలుతుఁ జూడవె నన్ దయ శ్రీజనార్దనా! 13

ఉ. ఆశల నెల్లఁ జంపి, జగ మంతయు నిక్కవమంచు దుఃఖవా
రాశి మునింగి సంసృతిఁ గరంబు భరింపక, యంటి యంటకే
లేశము దుర్గుణంబులఁ జలింపకయుండినఁ గల్గుఁ గాక యీ
కాశికిఁ బోయినంతటనె కల్గునె మోక్షము శ్రీజనార్దనా! 14

ఉ. తల్లిని దండ్రి నన్నలను దమ్ముల మున్నగువారి దుఃఖపున్
వెల్లిని గెంటుచున్ గపటవేషములం ధరియించి కల్లలన్
గొల్లలుగా వచించి యతిక్రూరత సజ్జనులం గలంచు నా
యల్లరివారి కేది గతి యార్తజనావన! శ్రీజనార్దనా! 15

ఉ. కాలముఁ బ్రోలుమాలి చెడుకార్యములందునఁ బుచ్చి దుఃఖపుం
జాలములందుఁ జిక్కి పడిఁ జచ్చుచుఁ బుట్టఁగ నిచ్చ లేక ని
న్నోలి భజించి సంతతము నుత్తమమార్గములం జరించి జ
న్మాలను గాంచ కుండు మతిమంతుఁ డుదీర్ణుఁడు శ్రీజనార్దనా! 16

ఉ. నీరుచిరాంగముల్ దలఁచి నీపదపద్మములం దలంచి నీ
నీరదవర్ణముం దలఁచి నీగురుకృత్యములం దలంచి సం
సారభరంబుఁ బాపి యఘసాగరమందున మున్గి తేలకే
చేరు భవత్పదంబులను వెచ్చెర భక్తుఁడు శ్రీజనార్దనా! 17

ఉ. సత్త్వరజస్తమంబులను సత్త్వమునే గ్రహియించి సర్వదా
తత్త్వవిచారమున్ సలిపి తత్పరుఁడై భవదంఘ్రిసేవపైఁ
దత్త్వ మనిక్కమంచును సదా మది నెంచి చలంబు వీడి పం
చత్వము నొందు బ్రాజ్ఞుఁడిలఁ జయ్యన నొయ్యన శ్రీజనార్దనా! 18

ఉ. ఆ రవి సాక్షి సాక్షి మఱి యా హరిణాంకుఁడు సాక్షి మిన్నునున్
దారలు సాక్షి సాక్షి తమతల్పమ్ము నాకన మొక్క సాక్షి యీ
ధారుణి సాక్షి మానవులతప్పుల నొప్పుల నొప్పఁ జెప్పఁగా
వీరలఁ గప్పిపుచ్చఁ గలవీరులు లేరిఁక శ్రీజనార్దనా! 19

ఉ. దానము సున్న తాల్మి నహి ధర్మము లేదు హుళక్కి కూర్మి స
న్మానము కానఁ జాల మభిమాన మణంగదు ఘోరకృత్యముల్
వీనులకున్ వినంబడును బెంకెతనంబది హెచ్చు ధారుణిన్
సూనృతసత్ప్రవర్తనలు శూన్యము శూన్యము శ్రీజనార్దనా! 20

ఉ. ఎద్దములం దగుల్కొనియు నెగ్గ గతిం దిరుగాడి యువ్వనుల్
పెద్దలవాక్యముల్ పెడచెవిన్ బడవైతురు క్రూరకార్యముల్
తద్దయుఁ జేయుచున్ గరుణఁ దాల్పరు కాల్పరు దుర్గుణంబులన్
సుద్దుల బుద్ధులం గనరు చూడఁగ నేఁ డిల శ్రీజనార్దనా! 21

ఉ. కాలమహాత్మ్యముం దెలియఁగా వశమే కట! రాను రాను బ్రజల్
హ్రీలు తొలంగి ధైర్యము వహించి వచింపఁగఁ జూడ రాని బల్
కూళతనంబునం బరుల గోడున ముంచి చరించి భూమిఁ గా
కోలము వోలి యుందు రెదఁ గొండల మందుచు శ్రీజనార్దనా! 22

ఉ. భోగముచానటక్కులను బోలఁగ నెంచఁగ లేక దానిపై
రాగము గల్గి హా! యిహపరంబులకున్ వెలి యౌట గాక బల్
రోగములం దగుల్వడి కురూపము చెంది ధనంబు చెల్లుటన్
భోగులు జోగు లయ్యెదరు పూరుషరత్నమ! శ్రీజనార్దనా! 23

ఉ. వాడి చెలంగఁ బల్లవులప్రక్కకుఁ జేరి ముదాన వారలం
గూడి మెలంగువారు తమకూరిమిభర్తల మోసపుచ్చుచున్
వ్రీడను బాడి వీడి యల వేశ్యల బోలి కుటుంబినుల్ కటా!
వాడల వాడలం దిరిగి వచ్చుచుఁ బోవుచు శ్రీజనార్దనా! 24

ఉ. అంకిలి లేక పొంకము హొయల్ విటకాండ్రకుఁ జూపి వేగ మీ
నాంకశశాంకవేదన లణంప వెసన్ బ్రతిమాలి బాళిఁ బ
ర్యంకమునన్ వసింతురి కట! అక్కట! పైఁ బయి వచ్చునట్టియా
పంకములన్ దలంపకయు పంకజనేత్రిలు శ్రీజనార్దనా! 25

ఉ. వర్ణము లెక్కసేయక సపర్య లొనర్చుచుఁ బొందు జెందుచున్
వర్ణన సేయువారు పయిఁ బై నిఁక వా రొకవే ళదల్చుచున్
కర్ణకఠోరవాక్యములఁ గాళ్లను దన్నిన వేఁడుకొంచు దుః
ఖార్ణవమందు మున్గి చెఱలాఁడుదు రయ్యయొ! శ్రీజనార్దనా! 26

ఉ. బింకముఁ బొంకమున్ విడక వృద్ధులె కామమదాంధులై బళీ!
రంకును నేర్చినప్పుడె ధరన్ మఱి బొంకును నేర్వఁగా వలెన్
శంక భయంబు సిబ్బితియు జంకు విడన్ వలె నన్నయట్లుగా
రంకు లొనర్చి బొంకుచుఁ గరంబుఁ జరింతురు శ్రీజనార్దనా! 27

ఉ. నాటినప్రేమ వేడుకఁ గనంగను రా ధవళేశ్వరంబు నా
వీటఁ గనంగ నయ్యెను నవీనపువింతలు; కొన్ని యంతటన్
దేటతెనుంగుమాటలను దెల్పఁగఁ గోర్కె జనించె వాని బా
హాటముగా వచింతు విను హాటకభూషణ! శ్రీజనార్దనా! 28

ఉ. నీకమనీయరూపమును నీ దగునుత్సవముం గనుంగొనన్
నౌకలమీఁదఁ గొందరును నాటునఁ గొందరు బండ్లఁ గొందరున్
సైకిలుమీఁదఁ గొందరును పారటులన్ మఱి కొందరున్ బళీ!
రాకలఁ బోకలం జరపి రంజిలువారలు శ్రీజనార్దనా! 29

ఉ. కొందరు పల్లెవాటులను గొందరు క్రొత్తగఁ గొన్నబట్టలన్
గొందరు చాకలిండ్లఁ గయికొన్న మనోహరమైనదుస్తులన్
గొందరు కుచ్చుపాగలను గొందరు కాలరుకోటు బూటులన్
గొందరు గాగరాల్ వయిచి కొండకు వత్తురు శ్రీజనార్దనా! 30

ఉ. బారులు గట్టి మార్గమునఁ బాడుచు నాడుచు నిన్ను శీఘ్రమే
చేరఁగ వచ్చువారిరొద చెచ్చరఁగా మకరంద మాననై
బారులు గట్టి పారుమధుపధ్వని నా భ్రమియింపఁ జేయుఁగా
దూరమునందు నుండి వినఁ దోయజలోచన! శ్రీజనార్దనా! 31

ఉ. బాటఁ బ్రయాణముల్ సలుపుపాంథులమోములఁ గండ్లముక్కుల
న్నోట శరీరమంతటఁ గనుంగొన నెట్టినిదుమ్ము గ్రమ్ముటన్
నాటకవేషధారులో యనంగను నొప్పుచు నుండి రో జగ
న్నాటకసూత్రధార! సురనాయకసేవిత! శ్రీజనార్దనా! 32

ఉ. ధూళినిదొప్పదోగు టటుత్రోయుము పాంథులు మీఁదిమీఁదికిన్
గూళలు దుర్మదాంధు లల గుఱ్ఱపుబండ్లను నెడ్లబండ్ల వే
తోలఁగఁ జోటు కల్గమిని ద్రొక్కుడు లాడుచుఁ దప్పుకొంచుఁ గ
ష్టాలను దొల్త దోల వలె సన్మునివందిత! శ్రీజనార్దనా! 33

ఉ. వీని నడంచి యాపయిని వీసు చోరన్ గన నౌను గంటి కిం
పౌ నగ లన్ నసల్ వలువ లన్ వరపర్ణము లోలిఁ దాల్చి బల్
జానగునుత్సవం బనెడి చైత్రమునందున నున్న యా నరో
ద్యానవనంబు చూపఱు లహో! యని మెచ్చఁగ శ్రీజనార్దనా! 34

ఉ. అమ్మకచెల్ల! యీ వనము యత్నముతో మతిఁ జొచ్చి చొచ్చి యే
కొమ్మకడన్ ఫలించి యొనగూడునొ యీప్సిత మంచుఁ గోర్కి మై
నిమ్ముగఁ గొమ్మఁ గొమ్మఁ గని యేఁగుమలిమ్ములన్ గనంగనొ
దమ్మిచెలిన్ విధున్ గనులఁ దాల్చినదేవర! శ్రీజనార్దనా! 35

ఉ. జానగుకోటుబూటులను జక్కనిపట్టురుమాళ్ళఁ బాగలన్
బూని విడెమ్ము వేయుచును బొంగుచు నారులఁ దేరి చూచుచున్
లేనివిలాసముల్ హొయలు లేసగవుల్ పచరించి పూరుషుల్
మానక సంచరింతు రనుమానము లేకయు శ్రీజనార్దనా! 36

ఉ. కామము నెత్తికెక్కఁ గడకంటను గాంచుచు వన్నె జూపుచున్
మోమున లేఁతనవ్వొలయ ముచ్చట లాడుచు మాటిమాటికిన్
గోమునఁ గప్పుకొప్పు కొనగోటను దువ్వుచుఁ జంచలించుచున్
భామలు కొంద రయ్యెడను భాసిలువారలు శ్రీజనార్దనా! 37

ఉ. త్రోపుడు లాడుచున్ సతులఁ ద్రోయుచు ముట్టడి వైచి వారలన్
రాపులఁ బెట్టుచున్ గనికరంబుఁ గరంబుఁ దలంపకే మదిన్
వేఁపుల బోలి యార్చుచును బ్రేలుచు నిక్కుచు నీల్గుచున్ గటా!
పాపులు సంచరింతు రటుఁ బాపవినాశన! శ్రీజనార్దనా! 38

ఉ. వా రయొ! యింట స్త్రీలు కలవారలొ కారొ యెఱుంగ రాదు సం
సారిని సాని నొక్కటిగఁ జంచలతన్ దలపోసి వారి దు
ర్వారము లైనయట్టి యురువాగురులన్ బడఁ ద్రోయఁ జూచుచున్
గాసియ పెట్టుచున్ బ్రిబలఁ గాంచఁగ నెంతురు శ్రీజనార్దనా! 39

ఉ. స్త్రీలుగలట్టివారు మనస్త్రీలకు వీరికి భేద మున్నదే
హేళన సేసి వీరి నలయించుట మంచిదె యంచు నెంచుచున్
గ్రాలెడువారుగాని కట! క్రౌర్యము చూపుచు జాలిమాలి యీ
లీలల సంచరించెదరె లేమలఁ గన్గొని శ్రీజనార్దనా! 40

ఉ. నొక్క వచింతు నాజనుల నూటికిఁ దొంబదిమంది యిట్లుగా
రక్కసులట్లు మూఢు లయి రాముల సజ్జనులం గలంపఁగా
నిక్కము వచ్చువారు మఱి నీచరణంబులఁ గొల్వ వచ్చువాఁ
డొక్కఁడొ యిర్వురో యచట నుండెద రంతియె శ్రీజనార్దనా! 41

ఉ. అచ్చట నిచ్చటన్ నిలిచి యందునఁ నిందునఁ జూచి మెల్లగా
నెచ్చటఁ జేయువాడితన మేమి యొనర్తొ గుంపునందుఁ బా
టచ్చరు లంచు నెంచుచు హటాహటిఁ బోవుట లేదు కాని యే
యచ్చరఁ జూచొ కాన్స్టెబు లహో!చను వేగము శ్రీజనార్దనా! 42

ఉ. హాసు చెలంగ జేబులను హస్తము లుంచి బిగించి దేహమున్
మాసరివారు లే రనుచు మస్తకముల్ పయిఁ బెట్టి చూచుచున్
యాను హహో!నో నో ఆల్ రయి టటంచునుబల్కెడివారుగాదె యా
యాసులఁ బేర్మితోఁ గొను కృపాకర! శ్రీకర! శ్రీజనార్దనా! 43

ఉ. ఏదిశఁ జూడఁ జిత్రములె యేదిశఁ గాంచిన సంబరంబులే
యేదిశఁ గన్న నంగడులె యేదిశ నారసినం బ్రిజాలులే
యేదిశ కేఁగినన్ ధ్వనియె యేదిశఁ గాంచిన నవ్వువారలే
యేదిశఁ గన్న నీభజనలే పురుషోత్తమ! శ్రీజనార్దనా! 44

ఉ. నీ దగునుత్సవంబు గన నెమ్మిమెయిన్ జనుదెంచుమానిసుల్
బీదలు సాదువుల్ దగఁ దపించి చలించక యుండునట్లుగా
వేదులమీఁద మంచిచలివేంద్రిల నుంచుపరోపకారు లా
హా! దివిజుల్ నుతింపఁ గన నాదురు వీటను శ్రీజనార్దనా! 45

ఉ. రాపులఁ దోపులం బసుమ రాఁగను వాద్యవిశేషముల్ బళీ!
బాపురె! మే లటంచు వినువా రనుగాయకయంత్రనాదముల్
చూపఱులన్ ముదంబునను జొప్పిలఁ జేసెడిబుట్టబొమ్మలున్
వా పగుఁ గ్రూరరాక్షసవిదారణధారణ! శ్రీజనార్దనా! 46

ఉ. చేరఁగ రాఁగ నేత్రసరసీరుహముల్ వికసింప ఛత్రముల్
దోరణముల్ పతాకలు కుతూహలవాద్యము లంటిచెట్టులున్
సారథి వారువంబులు భృశంబు వెలుంగఁగఁ గాహళధ్వనుల్
భోరుకొనన్ భవద్రథము పొల్చును ముందట శ్రీజనార్దనా! 47

ఉ. వీనిని దాఁటి పోవ వినువీథిని నంటుచు నున్నదో యనన్
నీ నిజధామమున్, ముదము నింపఁగ సొంపుగఁ జేర్చియున్నసో
పానవ్రజంబు, వానిపయిఁ బంక్తులు తీరిచి యున్నమానవుల్,
వే నయనంబులం బడఁగ వేడుక యాఁ గద శ్రీజనార్దనా! 48

ఉ. ఏలొకో పాదముల్ గడుగ నేలొకో పండ్లను గాన్క లివ్వఁగా
నేలొకో బొతిబొమ్మలను నిప్పితముల్ సమకూర్చుఁ డంచు బా
నేలను సాగి మొక్కుటలు నిక్కము కల్లదు మోక్ష మంచు వా
చాలుఁడు పేలు బేలఁ డయి సజ్జనవందిత! శ్రీజనార్దనా! 49

ఉ. కాళ్ళను దుమ్ము గ్రమ్మె నని కాంతుల నీనెడి తేటనీటిలోఁ
గాళ్ళను జేతులం గడిగి గట్టునకుం జనుదెంచి యంత నం
గళ్ళను మేల్ ఫలంబులఁ దగం గొని చేతను బట్టి పాపముల్
ద్రెళ్ళ నినుం గనంగఁ జనుదెంతురు శీఘ్రమె శ్రీజనార్దనా! 50

ఉ. పావనమూర్తి యోగరుడవాహన! ప్రోవుము ప్రోవు మంచు గో
దావరి మున్కలన్ వయిచి తంత్రికముల్ ధరియించి నిష్ఠమైఁ
దావకదర్శనంబునకుఁ దా మరుదెంతురు సంతసంబునన్
నీవరభక్తు లుత్తములు నిర్మలచిత్తులు శ్రీజనార్దనా! 51

ఉ. పావనమూర్తి! యో వరకృపానిధి! కావఁగ రావె యంచు నీ
గోవెలకుం బ్రిదుకుణలు కోరిక లూర నొనర్చి లోన నా
ర్తావన! చొచ్చి పుష్పఫలదక్షిణ లిచ్చి స్మరించుచున్ నినున్
పావరి మొక్కువారు వరభక్తులు కొందరు శ్రీజనార్దనా! 52

ఉ. ఇట్లు సమస్తపద్ధతుల నెంతయు చక్కఁగ నాచరించి చ
ప్పట్లను వైచి వెండియు భవత్పదముల్ స్మరియించుకొంచు నా
మెట్లపయిం గ్రమంబులను మీరక కొంచెము విశ్రమించి నా
పట్ల వసింపవే యనుచుఁ బాడుచు నుందురు శ్రీజనార్దనా! 53

ఉ. శైలతలంబునన్ నిలిచి చల్లగ జారునదీజలంబులన్
గ్రాలెడుధూమయోండ లనకట్టు గృహంబులు తీర్థపుంప్రజల్
నీలగిరుల్ వనుల్ పయిని నీలవితానముభంగి నింగియున్
జాలఁగ గన్నులం గనుచు సాగెడువారలు శ్రీజనార్దనా! 54

చ. సిరిమగఁడా! విశాలసరసీరుహలోచన! యో హరీ! హరీ!
అరుణసమానతేజ! యసురారి! చతుర్దశలోకనాయకా!
మురహర! ధీనిధీ! భువనమోహనరూప! యశఃప్రకాశ! యో
స్మరజనకా! సమస్తఋషిసన్నుతవర్తన! శ్రీజనార్దనా! 55

చ. సురుచిరసాలభంజికలు చూపఱులన్ ముద మంద జేయఁగాఁ
గరముగఁ గట్టి యున్నచిరుగంటలచప్పుడు లుప్పతిల్లఁగా
మురువుగ దుందుభుల్ సెలఁగ ముందుకు ముందుకు సాగుచున్న నీ
యరదము కన్నులం బడు విహంగతురంగమ! శ్రీజనార్దనా! 56

చ. ఉపయమ మైన వెన్క రథమొయ్యన సాగుచు నుండఁగా నిలిం
పపతి ముదాన నిన్ను దనుపన్ గురియించెడిపూలవానఁ బో
లి పసిఁడివన్నె మీరుకదళీఫలముల్ కురియున్ భవద్రథం
బుపయిఁ ద్రిలోకరక్షక! ప్రభూ! యఘనాశన! శ్రీజనార్దనా! 57

చ. కరుణ దలిర్పఁగా నొడిని గవ్వలు బియ్యము పోసి యుంచి కొం
దరుసతు లివ్వ లవ్వలను దాపలపైఁ గిలబీదవారియుం
బరములయందు గుప్పెముల వానిని వైచుచుఁ బోవువారుగా
పరమముదంబునం బరము వచ్చునటంచును శ్రీజనార్దనా! 58

చ. పురుషులుకొంద రావిధమె పుణ్యము నార్జనసేయఁ గోరి తా
మరుగుచు వచ్చుచున్ సతత మర్థుల మంచు వచించువారియం
బరముల దమ్మిడీల్ వయిచి భావము మోదసుధాబ్ధిఁ దేల్చుచున్
వరలెడువార లయ్యెడను బంకజలోచన! శ్రీజనార్దనా! 59

చ. ఒడల ధరించియున్ననగ లుత్తమవస్త్రము లోలిఁ జూచి యో
యొడయఁడ! యయ్య! మమ్ము గని యూరకె పోదువె యంచు దీనతన్
గడుఁ గను వేఁడుయాచకుల గర్వమునం గను లెత్తి కాంచుచున్
వడిఁ బడ గెంటుచున్ నడచువారలు కొందరు శ్రీజనార్దనా! 60

చ. కనుఁగొను చుంట లేదనుచుఁ గన్నులు పిల్లి బిరాన మూసి పా
లను వడిఁ ద్రావుచున్ మదిఁ దలంచెడిరీతిని బంచభూతముల్
కనుఁగొను చుంట లేదె మనకార్యము లెల్లపు డంచు నెంచకే
మనియెడువారు దుర్మతులు మాయలలోఁ బడి శ్రీజనార్దనా! 61

చ. ఇటు కదళీఫలంబులను నెంతయు వేయుచు నుండఁ గొందర
క్కటికము వీడి తేరుపయిఁ గన్బడువారల పైని గాయలన్
గటికితనంబునన్ విసరఁగా వలె సూటిని దప్పకే యటం
చటు లొసరించువారు వికచాంబుజలోచన! శ్రీజనార్దనా! 62

చ. కదలుటచే భవద్రథము కాలిని బూర్తిగ మోపి యట్టిటుల్
కదలుటకే స్థలం బచట కల్గ దనన్ మఱి యా ప్రజాళి వే
పొదలుగ నెట్లుగా గడచి పోవఁగ మార్గము కాన వచ్చు న
మ్ముద మొదవన్ వచింపఁ గదె మోదకరా! హరి! శ్రీజనార్దనా!63

చ. మెదలఁగ లేక క్రిక్కిరిసి మించుజనంబులమధ్యఁ జేరి హా!
యదయులు తేలు తే లనుచు సందు రథంబునె దీక్షతోడ స
మ్మదమునఁ జూచువారు బ్రమమున్ బడఁగా నిగిలించి పండ్లు స
మ్మదపడువారు కొందఱట పూరుషసింహమ! శ్రీజనార్దనా! 64

చ. అరె! అరె! చూడు చూడు మదెయల్లదెయాదిశనాదిశన్ సఖా
సురుచిరనీలవేణి! కనుఁజూపది! యుబ్బినగుబ్బలాడి! యం
చరసి హరీ! హరీ! యొక పరాంగన నాత్మవిచారశూన్యులై
సరిగునఁ బల్కువారుకద జారులు క్రూరులు శ్రీజనార్దనా! 65

చ. యినుఁడి యినండిఈ మలఅ యేఎసు క్రీఇఇఈస్తె యెక్కువోఁ
డని యిఁక నేదొ లెక్చరిడి యార్తురు నాలుగొ మైదొ యాఁకొ వే
తనము గ్రహించుటల్; దలను దాఁటినబోధన లౌర! మాలవా
రును యిఁకఁ నట్టివారును నెఱుంగమిఁగా నిను శ్రీజనార్దనా! 66

చ. మనమునఁ బుట్టుటల్ దగినమాటలఁ జెప్పుట కాక కూలికై
యనయము గొంతు చించుకొని యార్చెడువారిప్రయాసమక్కటా
కన విన నైనఁ బోరు కద కంజదళేక్షణ! నీ పవిత్రమూ
ర్తిని మది నిల్పి యెప్పుడుఁ జరించుచు నుంటను శ్రీజనార్దనా! 67

చ. తనరఁగఁ బిల్ల వెళ్ళి తనతల్లికిఁ జెప్పనభంగి నేఁటిదాఁ
కను గను విప్పనట్టి యులకై ప్రస్తవు లిప్పుడు తొల్తనుండియున్
గుణములకుప్పయై నుతులు గొన్న భవత్సతికే సహస్రబో
ధన లొనరింప వచ్చిరి ముదంబునఁ జూడవె శ్రీజనార్దనా! 68

చ. కల నయినం గనుంగొనలఁ గాంచక యున్న్యుల, సత్ప్రవర్తనం
బులఁ జరియించుమానినులు పుణ్యజనుల్ కల రన్నబుద్ధియే
కలుగమియో మతేమొ ఫొటొగ్రాఫులఁ దీయుచు జూచువారుగా
యులనులు దుర్మదాంధు లయొ! యార్తజనావన! శ్రీజనార్దనా! 69

చ. ఇనుఁ డలపశ్చిమాద్రిపయి కేఁగిన వెన్కఁ గలన్వనంబులన్
బనిపి కులాయముల్ చొరఁగఁ బక్షులు వేడుకఁ బోవుమాడ్కిఁ బె
ళ్ళునినదముల్ సెలంగఁ బసికూనలుఁ బెద్దలు నిండ్లు జేరఁగాఁ
ఖనిమెద రుత్సవంబుఁ గని సంతస మందుచు శ్రీజనార్దనా! 70

చ. సిలుగులు పొంచుచుం గటికిచీకటి నయ్యయొ! యిండ్ల బాటసా
రులు త్వరఁ జేరఁ జాల రని రూఢి నెఱింగినవాఁడు కావునన్
జలివెలుఁ గష్ట బాంధులకు సాయ మొనర్చుచుఁ జల్లనై నవె
న్నెలఁ గురియించు చుండె గదు నెయ్యమునం భువి శ్రీజనార్దనా! 71

చ. తరువులు రెండువైపులఁ బథంబున నెత్తుగ నంగుటన్ క్షపా
కరుకిరణప్రకాశము రకంబుగ నొప్పుచు నుండె నప్పు డా
తెరువున నంగనామణులు తీరిచి పెట్టినముగ్గులో యనన్
దెరువరు లబ్బుదంబు పడ దీనజనావన శ్రీజనార్దనా! 72

చ. చెఱుకులనో మిఠాయిలనో చేతను బట్టుక పెద్దవారు సం
బరమునఁ గొన్నబూరలను బట్టుక యూదుచుఁ జిన్నవారుఁ గొ
త్త రకము వస్తువుల్ గొని మతంగవిహంగమయానలుం క్షపా
కరుకిరణప్రకాశములఁ గానఁగ వత్తురు శ్రీజనార్దనా! 73

చ. వెనకఁటిరీతినే ప్రజలఁ బెక్కుఱఁ దాల్చి ధ్వనుల్ చెలంగ బా
టను గలవార లెక్కుచు వడంకుచుఁ బ్రిక్కలకున్ వడిన్ జనన్
బనివినుచుండుఁగా కఱకుపాటలతో శకటాళి రైలుబం
డ్లను మరపించుచున్ వడి సలాపతి! శ్రీపతి! శ్రీజనార్దనా! 74

చ. పలుపలుగాకిమూక లిఁకఁ బాడుచుఁ జేతులు కొట్టుకొంచు భూ
తల మదరంగఁ బాదములఁ దట్టుచు మార్గమునందుఁ బోవువా
రలపయి కేఁగుచున్ బడుచు రంకెలు వేయుచుఁ బోవువార లో
యలఘుకృపానిధీ! సురనుతాంఘ్రిసరోరుహా! శ్రీజనార్దనా! 75

చ. కట!కట! వ్రాయఁ జెప్ప వినఁగాఁ దలఁపన్ సహితం బసహ్య మౌ
నటులఁ జలోక్తి బూతులను నర్థము లేనటువంటిపాటలన్
గటికితనంబునం బరులకాంతలఁ గన్గొని పాడువారుగా
యటఁ బలుపోకిరీలు కరుణాకర! శ్రీకర! శ్రీజనార్దనా! 76

చ. సమముగ వారితోడ సరసంబుల నాడుచుఁ బాడుచున్ గటా!
శ్రమముల మీఱి యన్యులను గామవినోదములందుఁ దేల్చి మో
దములను బొందులంజలు పథంబున నెరిదరో కాన వత్తురో
విమలయశోనిధీ! వరద! విశ్రుతవర్తన! శ్రీజనార్దనా! 77

చ. నడకలు మంద మొంద మఱి నవ్వులు నివ్వటిలంగఁ బాదముల్
తడఁబడ గల్లు గల్లని పదంబులభూషణముల్ సెలంగ మై
తొడవులు తల్కు తల్కుమన దుందుడుకుల్ వడిఁజేయు డెంద మా
యెడఁ గన నాదు రిత్వరు లిహీ యన జారులు శ్రీజనార్దనా! 78

చ. ఇదె యిదె పాము పా మని యిహీ యని పాంథులఁ బాఱఁ జేసి వా
రిది ఘనకార్యమే యని యిఁ కేదయినన్ మది నొచ్చి యున్నచోఁ
గొదుకక కేకలన్ వయిచి కుక్కలపోలిక మీఁది కేఁగుచున్
వదలక వాద మాడఁ జనువారలుకొందరు శ్రీజనార్దనా! 79

చ. జడియక యెంతమాత్రమును జా గొనరింపక జట్టు వీడకే
పుడమిఁ బడంగ గెంటి మఱి పోవుద మెవ్వరుగాని యడ్డుగా
నడచిన నంచుఁ దెన్నునజనంబులఁ ద్రోయుచు దొమ్మి చేయుచున్
వడి వడిఁ బోకిరీల్ నడచువారలు వారక శ్రీజనార్దనా! 80

చ. తల తిరుగన్ వివేకము గతింపఁ గనుల్ గన రాకయుండఁగాఁ
బలుకులు తొట్రుపాటు బడఁ బాదయుగంబు తడంబడన్ సురన్-
బలువడిఁ గ్రోలి మై మఱచి పాంథుల భీతిలఁ జేసి యేగువా
రలు మఱికొంద రుందు రట రాక్షసభంజన! శ్రీజనార్దనా! 81

చ. ఇది యొకలే యకార్యముల కిల్లయి యున్నదిగా యటంచు మీ
యెదలఁ దలంతు రేమొ వినుఁడీ కనుఁడీ మతిమంతులార! హా!
యిది యది కాదు వైభవము లెల్లయు నీవిధిగానె యుండె నం
చుఁ దెలుపుదున్ భవత్కరుణ శూరజనాగ్రణి! శ్రీజనార్దనా! 82

చ. హాతకులదుష్ప్రవర్తనల నంగనసాహసచర్యలం గటా!
మతి సకలం బెఱింగి మతిమంతులు మానక యేకతంబుగో
సతులను దోషుకొంచు సరసంబుగ నుత్సవముల్ కనుంగొనన్
సతతముఁ బోవువా రసురసత్త్వవిదారణ! శ్రీజనార్దనా! 83

చ. ఇఁక నయినన్ ముదాన వసియింపఁగ నున్నగృహస్థులార! మీ
చకితమృగాక్షులన్ గరము సంబరముల్ గనఁ గొంచుఁ బోకుఁడీ
వికలమతుల్ జగానఁ గనువిశ్రుతి కెక్కినవారొ కారొ మీ
రొకటఁ దలంచుఁడీ యనుచు నోడక తెల్పెద శ్రీజనార్దనా! 84

చ. అలసుల కెడ్డు పంపు వన నార్య! నినుం గనినష్ఠు కాదు పు
ష్కలముగఁ గల్లు పోసి వడిఁ గాల్చినమాంసముఁ జేతి కిచ్చి వాం
ఛల నెరవేర్చువారలను జక్షువులం గనుఁగొన్నయష్టె యాఁ
గలుషవిదారణా! వికచకంజదళేక్షణ! శ్రీజనార్దనా! 85

చ. ఇటులనె రూక లిచ్చి తనయీప్సితముల్ సమకూర్చి ఘోరసం
కటములఁ దల్లిదండ్రులను గాదిలినెయ్యులఁ ద్రోసివేసి మేల్
పటములఁ దెచ్చి నిచ్చలును బాదము లొత్తుచు నెత్తిఁ బెట్టు నా
విటులను గన్నయడ్డె కనువిం దగు లంజకు శ్రీజనార్దనా! 86

చ. కట! కట! గుంపుగుంపులయి కావలి యుందురు కల్లుపాకలన్
బటుతరనారకవ్యథకు వాస మనం దగుతొత్తుకొంపలన్
విటు లవివేకులై సతము; వీరల దుష్టపథంబునుండి నీ
వెటు తొలఁగించువాఁడవో రమేశ! యశోనిధి! శ్రీజనార్దనా! 87

చ. అనయము వారి వీరిఁ గని హాస్యము లాడుచు వీధితిన్నెపై
గొనబుగ నిల్చి సంతతముఁ గుచ్చెళులన్ విదళించుకొంచు వే
కనుఁగొనచూపు చూచెదరుగా యిఁక భేదము సుంత యైనఁ గ
న్గొనఁ గులకాంతకున్ గులటకున్ గలదే యిల శ్రీజనార్దనా! 88

చ. ఇది వినతండ్రిభార్య మఱి యీబిడ యాతనికూఁతు రంచుఁదా
మదిఁ దలపోత మాని కట! మన్మథక్రీడలఁ దేలి సిబ్బితిన్
వదలుచు మోము నెత్తుకొని వర్తిలు చుండును జచ్చి చావకే
పదుగురలోన నొక్కఁడల పాపున కే గతి శ్రీజనార్దనా! 89

చ. సతతము దుర్మదాంధు లయి సంచరణంబొనరించు చుండుటన్
తుతిఁ దలపోయకే సవతిమాతల మన్మథక్రీడఁ గూడ స
మ్మతిపడువారు ధారుణిఁ గుమారులొ మారులొ యేమొ యక్కటా!
గతి యెదియో వచింపఁ గదె కౌస్తుభలాంఛన శ్రీజనార్దనా! 90

చ. మఱఁదలఁ గౌఁగిలించుకొని మాటికిఁ జెక్కిలి నొక్కి నొక్కుచున్
సరసము లాడి ముద్దులను జక్కఁగఁ బెట్టుచు మారక్రీడలన్
మురియుచుఁ దేలుబావ లిలఁ బుట్టుచు గిట్టుచు నుండి రంచు హా!
కరము వచింప సిగ్గగునుగా వనజేక్షణ! శ్రీజనార్దనా! 91

చ. ఇఁక నిది యద్ది యంచు వచియింపఁగఁ బూనిన కాలమున్ వృథా
యగు నని జంకి యొక్కపలు కాడెద వావులు వీడి మానవుల్
మృగములకన్న నీచముగ మేదిని వర్తిలు చున్నవార లో
ఖగపతివాహనా! వెడదకంజదళేక్షణ! శ్రీజనార్దనా! 92

చ. కట! కట! పూర్వకాలమునఁ గల్గిన భాసిలి వీసమైన సం
కటము లెఱుంగకే కనుసుఖంబులఁ దేలిన దేశమాత యీ
పటుతరకష్టజాలములపాలగు టిట్టినికృష్టు లుద్భవిం
చుటనె గదా గదాధర! వసుంధరవల్లభ! శ్రీజనార్దనా! 93

చ. యువయువతీజనుల్ పలువు రోపిక మాపి యనంగక్రీడలన్
దవిలి ధరిత్రి రోగు లయి తద్దయుఁ జిక్కి యయో! యకాలమృ
త్యువునకుఁ జిక్కి మాయ మగు చుండిరి సజ్జనమార్గమందునన్
దవిలి చరింపమిన్ గదా గదాధర! భూధర! శ్రీజనార్దనా! 94

చ. మనమున నెంచినట్టిదియ మాటలఁ జెప్పుచుఁ జేతఁ జేయుచున్
గనకము లోష్టమున్ సమముగాఁ గొని యెవ్వ దురాశఁ జిక్కకే
మనియెడునట్టిమానవులమానసవీథుల సంచరింతు వీ
వనయము మామమామ! యసురాంతక! శ్రీకర! శ్రీజనార్దనా! 95

చ. మతి భవదంఘ్రిచింతనము మాని వశంవదయై దురాశకున్
సతతము దుష్టకార్యములఁ జాలఁగఁ జేసి యకాలమృత్యుదే
వత పెనువాతఁ జొచ్చి యటుపై నరకాగ్నిఁ దపించి దేహి బల్
వెత వడ క్షుద్రయోనిఁ గను వెండియు జన్మము శ్రీజనార్దనా! 96

చ. సకలజనుల్ సమానముగ సత్పథవర్తనులై మహాత్మ! యీ
సకలము నీవె యంచుఁ గనఁ జాలి భవత్పదపంకజంబులన్
ద్రికరణశుద్ధిగా నెఱిఁగి దివ్యపథంబును జేరఁ గోరి తాఁ
బ్రకటన సేయువాఁడు తమభక్తుఁ డుదారుఁడు శ్రీజనార్దనా! 97

చ. ఎలమి వచించువాఁడ వినుఁడీ పరమార్థమిదంశరీరమం
చు లలిఁ బరోపకారు లయి సూరిజనుల్ కొనియాడుకార్యముల్
సలుపుచు సంచరించుఁ డిల సాకుఁ డనాథుల నంచు నెప్పుడున్
బలుకుచు నుండువాఁడు తమభక్తుఁ డుదారుఁడు శ్రీజనార్దనా! 98

చ. తనువులు శాశ్వతంబె, తలిదండ్రులు నిక్కమె, బాంధవాదులున్
మనియెడువారె యెల్లపుడు, మాసతి యుండునె యెల్లకాల మొ
క్కనికడ, కష్టసౌఖ్యములు కాపుర ముండునె, యంచు మానవుల్
మనమున నెంచఁ బోరు పెనుమాయకు లోఁబడి శ్రీజనార్దనా! 99

చ. హరిహరబ్రహ్మ లొక్కటియ యంచుమదిన్ దలపోత మాని కొం
దరు మురవైరి, కొందరు సుధానిధిఁ దాల్చినవాఁడు, కొంద రా
సరసిజజన్ముఁ, డె క్కుడని చాటుచు వాక్కలహంబులన్ సదా
కర మొనరింతుర్ మారజనకా! జనకా! హరి! శ్రీజనార్దనా! 100

చ. బ్రమలను జిక్కకే సుగతిపాలయి సూనృతధర్మవర్తనల్
క్రమముగ నాచరించి తమకంబుల కింతయు లోను గాక స
ర్వమతసహిష్ణులై ధరను వర్ధిల కేలొకో లేని పోని వా
దము జను లూని పోరెద రుదారగుణాకర! శ్రీజనార్దనా! 101

చ. వికలమనస్కు లజ్ఞు లవివేకులు పోరెదువారు కాని యీ
సకల మెఱింగి యున్న సరసజ్ఞులు సుంతయుఁ బోరువారె వాఁ
డొకఁ డితఁ డొక్కఁ డంచు మది యోజన సేయక భేదమెంచుచున్
సకలచరాచరప్రథితసత్త్వసుశోభిత! శ్రీజనార్దనా! 102

చ. హరిహరబ్రహ్మ లంచు నల హైందవులున్ మహమూదటంచు నా
తురకలు నేసుక్రీస్తని కుతూహల మొప్పఁగఁ గ్రైస్తవుల్ నినే
మఱి మఱి వేరువేరుగను మంజులనామము లుప్పతిల్లఁగాఁ
గరము భజించువార మని కాంచఁగ లేరయొ! శ్రీజనార్దనా! 103

చ. విసువక బిళ్ళగోచులను బెట్టిన లింగము దాల్చి జందెముల్
మెడ నిడుకొన్న బూది మెయి మెత్తినఁ బుండ్రముల్ ధరించి తా
నొడలను గాల్చుకొన్న నరుఁ డుత్తమలోకము చెందఁ బోఁడు సూ
నడవడి మంచిదైన యెడ నాకము చెందును శ్రీజనార్దనా! 104

చ. మదిఁ గలదైవముం దెలసి, మంకుతనంబుఁ దొలంగి, ధైర్యమున్
వదలక, యాశలం బడి విపత్తుల నొందక, యార్యవర్యులన్
సదమలనీతివర్తనుల స్వాంతమునందు భజించుచున్ సదా
ముదమును బొందుమానవుఁడు ముక్తిని జెందును శ్రీజనార్దనా! 105

చ. కల నయినన్ బరాంగనలఁ గామమునం గడగంటఁ గాంచ, క
న్యులమనముల్ కలంగఁ గఠినోక్తుల నాడక జాలి మాలి, న
వ్వుల నయినన్ మృషావచనముల్ పలుకన్ దల యూఁచకుండి,చం
చలముఁ దొలంగి, జ్ఞాని కనఁ జాలునుగా నిను శ్రీజనార్దనా! 106

చ. పుడమిజనుల్ముదానఁ దమపొట్టను నెట్టుచు మత్స్యమాంసముల్
వడి వడి దేహముల్ మదము నర్థిలఁ జేసి విచారశూన్యులై
కడఁ గను దుష్ప్రవర్తనలఁ గంటకులై చరియించు చుండుటల్
నుడివితి నిన్ను యీ యెడ మనోజపితా! హరి! శ్రీజనార్దనా! 107

చ. సతతము సన్నుతింతు నినుస్వాంతమునందున నెంతు మూర్ఖప
ద్ధతి కెడమై చరింతు మదిఁ దాల్మి వహింతు భజింతుఁ గాంత! భూ
పతి! శితచక్రపాణి! సురవైరివిదారణ! చిద్విలాస! యో
పతితవినాశ! శ్రీశ! నవపద్మవిలోచన! శ్రీజనార్దనా! 108

గద్యము. ఇది శ్రీమత్ సహస్ర సహస్రపత్రమిత్రప్రభాభాసమాన
శ్రీరామకరుణాకటాక్షవీక్షణసాహాయలబ్ధకవితాధౌరేయ సుకవి
విధేయ పైడిపాలగోత్రోద్భవ పాములూర్వయాబ్ధిప్రదీపా
బ్ధినవనీత వీరస్వామాఖ్యతనూభవరంగమాంబాగర్భ
శుక్తిముక్తాఫల బుచ్చిరాజప్రణీతంబైన
శ్రీజనార్దన శతకము
సంపూర్ణము.

SUPPLEMENT TO THIS ISSUE.

మంచిఅచ్చు! నూతనగ్రంథములు!

మంచికాగితము!! [illegible] నాగయ్యాసన్సు, పురాతనగ్రంథములు

నాగరాజా ఆంధ్రబుక్కు డిపో,

బుక్కుసెల్లర్సు, జనరలుమర్చెంట్సు,

రాజమండ్రి, గోదావరిజిల్లా

ఆంధ్రనాటకములు.

చిత్రనళీయనాటకము [illegible]	1	4	0	సంగీత జగన్మోహిని	0	12	0
విషాద సారంగధర డిటో	1	4	0	సంగీత సారంగధర	0	12	0
గయోపాఖ్యాననాటకము చి. ల.	0	8	0	సంగీత [illegible]	0	12	0
ప్రసన్నయాదవనాటకము డిటో	0	8	0	సంగీత [illegible]	0	12	0
పారిజాతాపహరణనాటకము డిటో	0	8	0	సంగీత హరిశ్చంద్ర	0	12	0
హైమూనుకల్పిత క్యాలికో సంపుటము				సంగీత పాశుపతాస్త్రము	0	8	0
	1	12	0	సంగీత సైంధవాఖ్యానము	0	8	0
బొబ్బిలియుద్ధనాటకము శ్రీ. కృ.	0	12	0	సంగీత శశిరేఖ	0	8	0
విజ[illegible]బొబ్బిలి డ్రా. శ్రీ.	0	12	0	సంగీత రుక్మిణీకల్యాణము	0	8	0
రంగరాయకదనసమాహారము	1	0	0	హాస్తినాపురము	0	8	0
వేణీసంహారము వ. సు.	0	15	0	సుగుణమణి	0	8	0
వేణీసంహారము శ్రీ. కృ.	0	12	0	సంగీత చంద్రికాంత	0	8	0
అభిజ్ఞానశాకుంతల కం. వీ.	1	0	0	అభినవరాఘవము	0	8	0
శకుంతలనాటకము వ. సు.	1	0	0	ఉషాపరిణయము	0	8	0
సంగీత గయోపాఖ్యానము	0	8	0	పాండవజననము తి. క.	0	9	0
సంగీత శ్రీకృష్ణనిర్యాణము	0	8	0	పాండవప్రవాసము డిటో	0	12	0

పాండవవిజయము డిటో	0 12 0
పాండవ అశ్వమేధము డిటో	0 12 0
పాండవోద్యోగము డిటో	0 10 0
సంగీత సావిత్రి	0 4 0
చంద్రమతీపరిణయము	0 8 0
విజయరాఘవము	1 0 0
ప్రచండచాణక్యము	1 0 0
ప్రహ్లాదనాటకము	0 6 0

నవలలు.

హేమలత	0 8 0
అహల్యాబాయి	0 8 0
రామచంద్రవిజయము	0 8 0
కర్పూరమంజరి	0 12 0
రాజస్థానకథావళి	0 12 0
డిటో రెండవభాగము	0 12 0
మహాపురుషులజీవితము	0 12 0
డిటో రెండవభాగము	0 10 0
డిటో మూడవభాగము	0 12 0
సౌందర్యతిలక 1,2, భాగములు	1 0 0
వినోదములు	0 4 0
డిటో రెండవభాగము	0 4 0
ప్రఫుల్ల ప్రసిద్ధ బెంగాలీనవల	1 0 0
కళావతీకల్యాణము డిటో	0 12 0
ఆనందమఠ	0 12 0
కపాలకుండల	0 12 0
అయివనోవా	0 6 0

పున్నాబాయి	0 8 0
ప్రేమసాగరము	0 8 0
నూర్జహాను	1 4 0
రాజసింహ	1 4 0
రాణీసంయుక్త	0 12 0
విమలాదేవి	1 4 0
కాంచనమాల	0 8 0
భువనమోహిని	0 8 0
పిల్లవినోదములు	0 12 0
బాలపాలక చరిత్ర	0 12 0
హేలావతి	0 8 0
ప్రభావతి	0 8 0
గృహకల్లోలనివారిణి	0 8 0
అంతఃపురోపన్యాసము	0 8 0
రాధారాణి	0 4 0
మృణ్మయి	0 12 0
సీతారాము	1 4 0
పోతింగాయి	0 12 0

చక్రవర్తి వ్యాకావ్యములు.

ఆంధ్రమహాభారతము 7 వాల్యములు	14 0 6
డిటో రెండువాల్యములు	10 8 0
ఆంధ్రభాగవతము మంచికాగితం రెండువాల్యములు	8 8 0
డిటో రెండువాల్యములు	6 0 0
విజయవిలాసము	0 8 0

మనుచరిత్రము	1	8	0	రుక్మిణీకల్యాణము కూచిమంచి	0	8	0
డిటో మంచి బైండ్లు	1	12	0	నీలాసుందరీపరిణయం డిటో	0	8	0
				చక్కని నీతిశతకములు.			
ఉత్తరరామచరిత్ర	0	12	0	సుమతీశతకము	0	2	0
మొల్లరామాయణము	0	10	0	నరసింహశతకము	0	2	0
ప్రభావతీప్రద్యుమ్నము	0	10	0	దాశరథీశతకము టీక	0	4	0
భాస్కర రామాయణము	3	0	0	[illegible] శతకము	0	2	0
సటీకా విజయవిలాసము	1	8	0	సంపంగిమన్నశతకము	0	2	0
రాఘవపాండవీయము	1	12	0	[illegible] శతకము	0	2	0
రాధికాసాంత్వనము	0	8	0	[illegible] శతకము	0	2	0
తారాశశాంకవిజయము	0	8	0	తాడిమళ్ల రాజగోపాలశతకము	0	2	0
[illegible]	0	10	0	వేణుగోపాలశతకము	0	2	0
పాణిగృహీత	0	13	0	కాంతాలంకారశతకము	0	2	0
నానారాజసందర్శనము	1	0	0	కృష్ణశతకము తిక్కనకవి	0	2	0
శ్రీభాగవతము	3	8	0	భోగినీదండకము బమ్మెరపోతన్న	0	2	0
భోజరాజీయము	1	4	0	[illegible] శతకము	0	2	0
ప్రద్యుమ్నోపాఖ్యానము	0	12	0	లోకపావనశతకము	0	2	0
బిల్హణీయము	0	6	0	శ్రీకృష్ణచింతామణి	0	4	0
[illegible] లీలావిలాసము	0	6	0	డిటో [illegible]	0	2	0
సారంగధర నామకూర వెంకటకవి	0	8	0	కోటిలింగశతకము	0	2	0
హరిశ్చంద్ర శంకరకవి	0	8	0	శ్యామలాంబశతకము	0	2	0
అప్పకవి శశిరేఖ	0	8	0	[illegible] శతకము	0	2	0
[illegible]	3	0	0	కవిచౌడప్పశతకము	0	2	0
డిటో [illegible]	0	12	0	[illegible]	0	2	0
3000 వేమనపద్యాలు	2	0	0	శ్రీనాథుని వీధినాటకము	0	2	0
1800 వేమనపద్యాలు	0	12	0	శ్రీకాళహస్తీశ్వరశతకము	[illegible]	2	0
రసికజనమనోభిరామము	0	12	0	శ్రీకాళహస్తిలింగశతకము	0	2	0

శ్రీకాళహస్తిశతకము	0 2 0	అనసూయ	0 4 0
రామలింగశతకము సూరకవి	0 2 0	ప్రియంవద	0 4 0
కస్తూరిరంగశతకము	0 2 0	ద్రౌపది	0 4 0
జయమారామశతకము	0 2 0	పతివ్రతామాహాత్మ్యములు	0 1 0
చంద్రశేఖరశతకము	0 2 0	బుద్ధినీతి	0 1 0
శివశతకము	0 2 0	పతిభక్తి	0 4 0
మహాదేవశతకము	0 2 0	కుటుంబసంరక్షిణి	0 4 0

స్త్రీలుపయుక్తమగు గ్రంథములు.

[illegible]చరిత్రము	0 4 0	గృహరక్షిణి	0 4 0
సుమిత్రాచరిత్రము	0 4 0	స్త్రీహితబోధిని	0 6 0
పతివ్రతలు ప్రథమభాగము	0 6 0	[illegible]ఆరోగ్యము	0 8 0
డిటో రెండవభాగము	0 6 0	[illegible]	0 8 0
డిటో మూడవభాగము	0 6 0	[illegible]	0 8 0
మూడు కలిపినందు	1 0 0	[illegible] డిటో	0 8 0

[illegible] గ్రంథములు.

హేమమాలి	0 4 0	కాళిదాసు [illegible] నాట్యము	1 0 0
జానకి	0 8 0	డిటో [illegible] నాట్యము	1 0 0
స్త్రీలపాటలు మొదటిది	0 12 0	డిటో [illegible] నాట్యము	1 6 0
డిటో రెండవది	0 12 0	డిటో [illegible] నాట్యము	1 8 0
డిటో మూడవది	0 12 0	డిటో అయిదవ నాట్యము	1 0 0
మూడు కలిపి	2 8 0	డిటో అనుబంధము	1 0
మంగళహారతుల శతకము	0 4 0	శంకరాచార్యచరిత్రము	1 0 0
డిటో స్వరములతో	0 8 0	అరేబియను నైట్సుకథలు	2 8 0

స్త్రీలగురించి మనము గావించువలెను

మహాపాతకములు	0 4 0	
చంద్రమతి	0 4 0	
సీత	0 4 0	
దమయంతి	0 4 0	

యివిగాక రావుసాహెబు కందుకూరి వీరేశలింగంపంతులుగారి గ్రంథములు వారిచే తూకు 10 సంపుటములు గలవు వారలు మావద్దనుండి తెప్పించుకొను యెడల వెంటనేసరసమైన సవెలకు పంపెదము.

విజ్ఞాపనము.

మేము కడుసరసమైన ధరలకుఁ గావలసినవారి కెల్లరకు పుస్తకముల పోష్టుమూలకముగాఁ ద్వారా బంపుచుందుము. మా కార్యాలయమునందు (పుస్తకముల జాబితాలు) చూడఁగోరువారు అర్ధణాస్టాంపు పంపినచో నుచితముగాఁ పొందెదరు.

ఇట్లు,

వంకెద్దు నాగయ్య అండ్ సన్సు,

బుక్ సెల్లర్సు,

రాజమహేంద్రవరము.